# మెసేజ్‌లతో బురిడీ

**రుణం, జాబ్, గిఫ్ట్ అంటూ ఎస్ఎంఎస్‌లు**

**వివరాలు పొందుపరచాలంటూ లింక్‌లు**

**అమాయకులను ముంచుతున్న కేటుగాళ్లు**

**నమ్మి మోసపోవద్దంటున్న పోలీసులు**



హైదరాబాద్, సెప్టెంబరు 13ప్రభాతవార్త: అత్యాధునిక టెక్నాలజీ అందుటులోకి వచ్చిన తర్వాత ప్రతి పని షాట్‌కట్‌లో చేసుకోవడం అలవాటైంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ చేతిలోకి వచ్చి అపరిమిత ఇంటర్నెట్ సేవలు వినియోగంలోకి రావడంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిపోయింది. కరోనా ప్రభావంతో షాపింగ్‌కు వెళ్లడం, బయట తిరగడం వంటివి ప్రజలు తగ్గించారు. ఈనేపథ్యంలో అన్నింటికీ ఆన్‌లైన్‌సైవలపైనే ఆధారపడుతున్నారు. అనేక రకాలసేవల గూర్చి ఎస్ఎంఎస్‌ల రూపంలో తెలుసుకంటూ అందుకు అనుగుణంగా ఆన్‌లైన్ సేవలను వినియోగించుకుంటున్నారు. ఈక్రమంలో ఇంటినుంచే లావాదేవీలు,బిల్లులు చెల్లిస్తున్నారు. ఆన్‌లైన్‌షాపింగ్ చేసినా, ఏవస్తువు కొనుగోలు చేసినా అందుకు సంబంధించి మెసేజ్‌లు వస్తుంటాయి. రియల్‌ఎస్టేట్ వ్యాపారం మొదలుకొని వైద్యసేవలవరకు వరకు సెల్‌ఫోన్ రీచార్జి నుంచి డేటా యూజింగ్ వరకు ప్రతి విషయాన్ని కంపెనీలు ఎస్ఎంఎస్‌ల రూపంలోనే ప్రచారం చేస్తుంటాయి. బిల్లులు సకాలంలో ఆన్‌లైన్‌లో చెల్లించడానికి ఎస్ఎంఎస్ సేవలు వినియోగించుకుంటున్నారు. ఏసమయంలో ఏబిల్లు చెల్లించలి, ఎప్పటికలోగా చెల్లించాలి అనేది ఫోన్‌కు మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది. అదిచూసిన వెంటనే మనలో చాలామంది బిల్లులు చెల్లిస్తుంటారు. అయితే ఇలాంటి పరిస్థితులను ఆసరా చేసుకుంటున్న సైబర్‌నేరగాళ్ల అమాయకులపై తమ పంజా విసురుతున్నారు.

ఇటీవల నగరంలోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఓవ్యాపారి ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. మీరు సకాలంలో ఇన్‌కంటాక్స్ చెల్లించలేదని,వెంటనే ఆన్‌లైన్‌లో చెల్లిస్తే పెనాల్టీ పడదని లేదంటే అందనంగా ఛార్జీల రూపంలో చెల్లించాల్సి ఉంటుందని ఎస్ఎంఎస్‌లో ఉంది. దాంతోపాటు బిల్లుచెల్లించడా నికి ఉపయోగించాలంటూ ఓలింక్ వచ్చింది. సదరు వ్యాపారి దాన్ని ఓపెన్ చేశాడు. అందులో పేరుసహా ఆన్‌లైన్ బ్యాంకింగ్ వివరాలు, ఎస్‌వర్డ్ నమోదు చేయాలని ఉండటంతో ముందూ వెనక ఆలోచించకుండా నమోదు చేశాడు. అంతే..లింక్‌లో పూర్తి చేసిన వివరాలన్నీ సైబర్ నేరగాళ్లకు వెళ్లిపోయాయి. నిమిషంలో ఆవ్యాపారి ఖాతానుంచి 2లక్షల మాయమయ్యాయి. ఆతర్వాత ఫోన్‌కు వచ్చిన మెస్సేజ్ చూసుకున్న అతడు ఖాతానుంచి డబ్బు మాయం కావడంతో కంగుతిన్నాడు. దీనిపై బ్యాంక్ అధికారులను సంప్రదించగా..సైబర్ నేరగాళ్ల మీ ఆన్‌లైన్ వివరాలు తెలసుకుని డబ్బు కాజేశారని చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరోకేసులో రిటైర్డ్ ఉద్యోగి వెంకటేష్ ఫోన్‌కు ఒమెసేజ్ వచ్చింది. మీకు 25లక్షల రుణం మంజూరయ్యే అవకాశం ఉందని తక్కువ వడ్డీకే ఇస్తున్నామని, కావాలంటే సంప్రదించాలని ఉంది. స్పందించిన వెంకటేష్ అందులో నంబర్‌కు ఫోన్ చేశాడు. సైబర్ నేరగాళ్ల మాయమాటలు చెప్పి అతడిని నమ్మించారు. రూ.25లక్షల రుణం మంజూరు చేస్తున్నామని చెప్పి ప్రాసెసింగ్ ఫీజుకింద రూ.2లక్షలు జమ చేయించుకున్నారు. రుణ పరిమితి పెంచామని, రూ.30లక్షలు ఇస్తున్నామని ఇలా ఏడాదిగా కాలయాపన చేస్తూ అతడినుంచి 11.50లక్షలు కాజేశారు. ఇదంతా మోసమని తెలుకున్న వెంకటేష్ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను గుర్తించి పట్టుకున్నారు.

**సర్వీస్ ప్రొవైడర్లు కమీషన్ తీసుకుని..** అయితే వందలసంఖ్యలో బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపించడానికి సైబర్ కేటుగాళ్ల సర్వీస్ ప్రొవైడర్లను ఆశ్రయిస్తున్నారు. వివిధ రకాల టెలికాం సేవలను అందించడానికి అందుబాటులో ఉన్న సర్వీస్ ప్రొవైడర్లు కమీషన్‌తీసుకుని సైబర్ నేరగాళ్ల ఇచ్చిన వందలాది ఫోన్‌నంబర్‌లకు బల్క్ మెసేజ్‌లు పంపిస్తుంటారు. తక్కు వడ్డీకి రుణాలు, ఉద్యోగాలు,గిఫ్టులు, ఇన్‌కంటాక్స్ చెల్లింపు అంటూ ఎస్ఎమ్ఎస్ పంపిప్తూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. వాటికిస్పందించి వారి నుంచి లక్షల రూపాయలు దండుకుంటున్నారు.



## హైదరాబాద్ వార్త

## అర్ధరాత్రి వరకు మెట్రో సేవలు

**ఖైరతాబాద్ స్టేషన్‌లో అదనపు టికెట్ కౌంటర్లు**

**వినాయక నవరాత్రుల నేపథ్యంలో నిర్ణయం**

హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త: వినాయక నవరాత్రులకు హైదరాబాద్‌నగరం సిద్దమవుతుంది. ఇక ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు నగరం నలుమూలల నుంచేకాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుంచి తరలివస్తుంటారు. ఈక్రమంలో భక్తులను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయం తీసుకుంది. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అర్ధరాత్రి ఒంటిగంట వరకు మెట్రో రైళ్లను నడిపేందుకు యోచిస్తున్నాట్లు మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. గతంలో మాదిరిగానే ఈసౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఖైరతాబాద్ గణేశ్‌ను దర్శించుకునే భక్తులను దృష్టిలో ఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో ఖైరతాబాద్ స్టేషన్‌లో అదనపు టికెట్ కౌంటరన్లను ఏర్పాటు చేస్తామని భక్తులు వీలైనంత త్వరగా టికెట్ పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జేఏసీ**



ఒయు ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట పెన్ డౌన్ నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

తార్నాక, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ తమను రెగ్యూలరైజ్ చేస్తామని హామి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. రెగ్యూలరైజ్ చేయూలని కోరుతూ కాంట్రాక్ట్ అధ్యాపకులు 4 నెలలుగా వివిద విధాలుగా నిరసనలు చేపడుతున్నారు. అందులో భాగంగా ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ బస్టాప్ సమీపంలో తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జేఏసీ ఆద్వర్యంలో తరగతులను బహిష్కరించి దర్నా నిర్వహించారు. వర్సీటీ పరిధిలో ఉన్న అన్ని కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ధర్మతేజ మాట్లాడుతూ 14 రోజులుగా విధులకు హాజరుకాకుండా తాము నిరసనలు చేపడుతున్నామని కాని యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వం చోద్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అధ్యాపకులు రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే పట్టించుకోవడం ధారాణం అన్నారు. డాక్టర్లు రేష్మరెడ్డి, రమేశ్వర్, విజయేందర్ రెడ్డి, స్రవంతి రెడ్డి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పలు మార్లు సిఎం కేసీఆర్ తమను రెగ్యూలరైజ్ చేస్తామని హామిఇచ్చిరని ఆయన హామిని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. అద్యాపకులందరు ఉద్యోగ భద్రత లేకుండా మానసిక ఒత్తిడికి లోను అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 30 సంవత్సరాల నుంచి తాము చేస్తున్న సేవలను గుర్తించి రెగ్యూలరైజ్ చేయూలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉపేందర్ రావు, సత్యం, కిరణ్, కృష్ణయ్య, రమేష్, మల్లేష్, మాధవి, వెంకటేశ్వర్లు, నరేష్, అశోక్ బస్వ, శ్రవంతి తోపాటు పలువురు పాల్గొన్నారు. వీరికి డా.ఏల్చల దత్తాత్రేయ, సదానందరెడ్డి, మద్దతు తెలిపారు.

## బిజెవైఎం, బిఆర్ఎస్ బాహా బాహీ



బిజెవైఎం కార్యకర్తలుపై మైనంపల్లి అనుచరులు దాడి

**టీమ్ సాయి ర్యాలీ సందర్భంగా ఘర్షణ**

**రాక్ ల్యాండ్ ఎవెన్యూపై బిజెవైఎం దాడి**

**ఎమ్మెల్యే మైనంపల్లి అనుచరులు ఆక్రమణలకు పాల్పడినట్లు ఆరోపణ**

**ఎదురు దాడికి దిగిన కాలనీవాసులు, మైనంపల్లి అనుచరులు**

**కాలనీ వాసులు ఫిర్యాదుతో**

**బిజెవైఎం జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్‌పై కేసు నమోదు**

అల్వాల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: బిజెవైఎం జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్ ర్యాలీ ఘర్షణకు దారి తీసింది. మల్కాజిగిరి కో బచావ్ పేరిట బుధవారం అల్వాల్ సర్కిల్ పరిధిలో బిజెవైఎం ర్యాలీ నిర్వహించడం జరిగింది. కానాజీగూడా వద్ద ప్రారంభమైన ర్యాలీ ఓల్డ్‌అల్వాల్ రాక్ ల్యాండ్ ఎవెన్యూ కాలనీ వద్దకు వచ్చే సరికి ఉద్రిక్తతకు దారి తీసింది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అనుచరులు ఆక్రమణలు కారణంగా ప్రజలు నష్ట పోయారంటూ సాయి ఆరోపించడం జరిగింది. అప్పటికే సిద్ధం చేసుకున్న జెసిబితో కాలనీలోని ప్రహరీ గోడ కూల్చడానికి ప్రయత్నించారు. ఆక్రమణలు కారణంగా నష్ట పోయిన బాధితులు తరుపున తాము పోరాటం చేస్తున్నామనని సాయి స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగానికి వినతులు సమర్పించినా స్పందించలేదన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి అనుచరులు ఆక్రమణలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. అనంతరం బిజెవైఎం కార్యకర్తలు కాలనీ సెక్యూరిటీ గది అద్దాలను ద్వంసం చేశారు. దాడికి సంబంధించిన విషయం బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే మైనంపల్లి అనుచరులకు తెలిసింది. ఘటనా స్థలికి చేరుకున్న వారు బిజెవైఎం కార్యకర్తలను అడ్డుకోవడంతో పాటుగా ఎదురు దాడికి దిగారు. పోలీసు పెట్రోలింగ్ ఉన్న సమయంలోనే ఈ తతంగం అంతా జరిగింది. ఇరు వర్గాలను శాంతింప చేయడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. బిజెవైఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉండడంతో అదుపు చేయడం సాధ్యం కాలేదు. కొద్ది సేపటికి బిఆర్ఎస్ కార్యకర్తలు సంఖ్య పెరగడంతో ఇరువైపులా తోపులాట జరిగింది. కాలనీ వాసులు సైతం మైనంపల్లి అనుచరులకు జత కలవడంతో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకున్నాయి. బిఆర్ఎస్ శ్రేణులు నుంచి ప్రతి ఘటన తీవ్రంగా ఉండడంతో అక్కడి నుంచి సాయి ప్రసాద్‌తో పాటుగా బిజెవైఎం కార్యకర్తలు పలాయనం చిత్తగించారు. మైనంపల్లి అనుచరులు అప్పటికే ఆగ్రహంతో ఉన్న నేపథ్యంలో పలువురు బిజెవైఎం కార్యకర్తలను చితకబాదారు. అంతకు ముందు అల్వాల్‌లోని మైనంపల్లి పాత ఇంటి వద్ద ఉన్న ఓ భవంతిపై ఈ ఆస్థి ప్రజలకు చెందినదిగా బిజెవైఎం కార్యకర్తలు రాయడం జరిగింది. ఇదిలా ఉండగా సాయి ప్రసాద్ ర్యాలీలో అల్వాల్ సర్కిల్‌కు చెందిన బిజెపి, బిజెవైఎం శ్రేణులు ఎవరు పాల్గొనక పోవడం కొస మెరుపు.

**వ్యూహాత్మకంగానే కాలనీపై దాడి..** రాక్‌ల్యాండ్ ఎవెన్యూ కాలనీపై దాడి ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగినట్లు స్పష్టం అవుతోంది. బిజెవైఎం ర్యాలీ ఐస్ ఫ్యాక్టరీ వరకు కోనసాగాల్సి ఉండగా మధ్యలోనే ఘటన చోటు చేసుకుంది. రాక్ ల్యాండ్ ఎవెన్యూపై సంవత్సరాలు కాలంగా న్యాయపరమైన వివాదాలు ఉన్నాయి. మైనంపల్లి అనుచరులు సంబంధిత భూమిని ఆక్రమించినట్లు సాయి ప్రసాద్ ప్రధాన ఆరోపణగా ఉంది. కాలనీలో ఎనభై శాతానికి పైగా నేడు ఇళ్ళు రాగా వివాదం దాదాపుగా సద్దుమణిగిందని అనుకున్నారు. బాధితులు తరుపున పోరాటం పేరుతో సాయి ప్రసాద్ రంగ ప్రవేశం నేడు చర్చాంశనీయంగా మారింది .జిహెచ్ఎంసి కాలనీలో నిర్మాణాలకు అనుమతులు సైతం మంజూరు చేస్తోంది. బహుళ అంతస్తులు భవనాలు వెలిశాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు నివసిస్తున్నారు. న్యాయపరమైన వివాదాలు నేటికి ఉన్నాయి. బాధితుల తరుపున పోరాటం అంటూ బిజెవైఎం కార్యకర్తలు కాలనీపై దాడి చేయడంతో పాటుగా జెసిబితో ప్రహరీగోడలను కూల్చడానికి ప్రయత్నించడం హాట్ టాపిక్‌గా మారింది. కాలనీ ఆస్తులను ద్వంసం చేసిన సాయి ప్రసాద్‌తో పాటు అనుచరులుపై కేసు నమోదు చేయాలను స్థానిక ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులకు న్యాయం పేరిట కాలనీలో నివాసం ఉంటున్న వారిని భయభ్రాంతులకు గురి చేసే విధంగా బిజెవైఎం కార్యకర్తలు ప్రవర్తించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తాం

**జోనల్ కమిషనర్ టి.వెంకన్న**



సమస్యలపై చర్చిస్తున్న జోనల్ కమిషనర్ టి.వెంకన్న

చాంద్రాయణగుట్ట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న తెలిపారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్ రావు, ఉపాధ్యాక్షులు నర్సింగ్ పునియా, రూప్‌రాజ్ పలువురితో పలు విభాగాల అధికారులతో జోనల్ కమిషనర్ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో పలు ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను ఉత్సవ సమితి సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రధాన రహదారుల్లో చెట్ల కొమ్మల తొలగింపు, వీధి దీపాల మరమ్మత్తులు, పరిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ శైలజ, ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, డిప్యూటి కమిషనర్‌లు నర్సింహా, షేక్ షానవాజ్, రాజేందర్ రెడ్డి, రవి కుమార్, ఈఈలు, ఏఎంహెచ్ఓలు, ఉత్సవ సమితి ప్రతినిధులు కౌడి మహేందర్, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పాతకక్షలతో యువకుడి దారుణ హత్య



నసీర్(ఫైల్ ఫోటో)

సైదాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: పాత కక్షల నేపథ్యంలో ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జి.శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. హాఫీజ్‌బాబానగర్ సి బ్లాక్‌లో నివాసముంటున్న సయీదాబేగం తన ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలతో కలిసి ఉంటుంది. ఆమె పెద్ద కుమారుడు సయ్యద్ నసీర్ వృత్తి రీత్యా ఎసి మెకానిక్. కాగా హాషామాద్‌కు చెందిన బాబా షిండే కుమారుడు విశాల్ షిండే హత్య కేసులో నసీర్ నిందితుడిగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో సయ్యద్ నసీర్, బాబా షిండేల మధ్య పాత గొడవలు ఉన్నాయి. తన కుమారుడి హత్య కేసులో నిందితుడి ఉన్న సయ్యద్ నసీర్‌ను ఎలాగైనా అంతమొందించాలని బాబా షిండే పథకం వేశాడు. బుధవారం తెల్లవారుఝామున 2.20 గంటల సమయంలో బాబా షిండే, ఆకాష్ షిండేలు మరికొంతమందితో కలిసి ద్విచక్రవాహనాలపై హాఫీజ్‌బాబానగర్‌కు చేరుకున్నాడు. ఇంటి ముందు ఆటోలో కూర్చున్న నసీర్‌పై ఒక్కసారిగా వారంతా కత్తులతో దాడి చేశారు. దీంతో నసీర్ కేకలు వేయడంతో సయీదాబేగం ఇంట్లో నుంచి బయటకు వచ్చి తన చిన్నకుమారుడు సమీర్‌తో కలిసి అడ్డుకోవడానికి ప్రయత్నించగా దగ్గరకు వస్తే మిమ్ముల్ని కూడా చంపుతామని నిందితులు బెదిరించారు. నసీర్‌ను కత్తులతో పొడిచిన అనంతరం వారంతా అక్కడ నుంచి పరారయ్యారు. రక్తపు మడుగులో ఉన్న నసీర్‌ను సయీదాబేగం వెంటనే ఓవైసీ ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తల్లి సయీదాబేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్షపుష్పార్చన.. శ్రావణమాస సంబురాలు



లక్షపుష్పార్చనలో పాల్గొన్న మహిళలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య లక్షపుష్పార్చన కార్యక్రమం భక్తిశ్రద్దలతో బుధవారం నిర్వహించారు. చిక్కడపల్లి శ్రీ వాసవీ మహిళా సంఘం అధ్యక్షురాల శ్రీరాం విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోలి మాలతి, కోశాధికారి ఎస్.వసంత ఆధ్వర్యంలో ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లలితాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా లక్షపుష్పార్చన, పంచామృత అభిషేకం అనంతరం లక్షపుష్పాలతో లక్ష నామాలతో ముగ్గురమ్మలు మురిసేలా మూడుసార్లు లలితా పారాయణం జరిగింది. శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేకంగా కొలిచే తులసి కోటలను అలంకరించి పోటీలలో పాల్గొన్న వారికి 5 తులసి కోటలకు(5 అంగుళాలు), మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ శ్రేణులలో నిలిచిన వారికి బహుమతులు అందించారు. వ్యవస్థాపక అధ్యక్షురాలు కెఎస్.వరలక్ష్మి, ప్రాజెక్ట్ అడ్వైజర్లు మాజేటి శకుంతల, చీకటమర్ల ప్రేమలత, నంబూరి మణికుమారి, ప్రాజెక్ట్ చైర్‌పర్సన్స్ తాటి ధనలక్ష్మి, దడిగం శైలజ,డాక్టర్ కొత్తవార్ అనురాధ, పెద్ది కళ్యాణి, రవళి అలిమిల్ల, తమ్మన లక్ష్మి, బచ్చ గిరిజ పాల్గొన్నారు.

## పురోహితులకు ఎమ్మెల్యే సొంత డబ్బులతో ఆర్థిక సహాయం



పురోహితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: లోక కళ్యాణం కోసం కృషి చేస్తున్న పురోహితులను తన వంతు బాధ్యతగా అదుకో వాలనే ఉద్దేశ్యంతో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కృషి చేస్తున్నారు. ఈ మేరకు ప్రతి నెల పది మంది పురోహితులకు తన సొంత డబ్బులు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అం దిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గోల్నాక డివిజన్ లోని క్యాంప్ కార్యాలయంలోకి వచ్చిన పురోహితులకు ఐదు వేల రూపాయల చోప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా పురోహితులు ఎమ్మెల్యేకి వేదాశిర్వచనం చేశారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే వివేకానంద్



లబ్దిదారులతో ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ నీలారెడ్డి

నిజాంపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 19మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుల పెండ్లిలకు ఇబ్బందులు పడకూడదనే పెద్ద మనసుతో సిఎం కెసిఆర్ కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాలతో రూ.లక్ష రూపాయల ఆర్ధిక సాయం చేస్తున్నారన్నారు. ఎంతటి విపత్తులు వచ్చిన రాష్ట్రంలో సంక్షేమపథకాలకు ఖచ్చితంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమన్నారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అర్హులకు అందుతున్నాయని, నేడు సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తుందని పేర్కోన్నారు. కార్యక్రమంలో మేయర్ నీలారెడ్డి, కమీషనర్ రామక్రిష్ణారావు, తహసీల్దార్ పూల్‌సింగ్, కార్పొరేటర్లు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## పార్కు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి



గంధంగూడలోని బృందావన్ కాలనీలో పార్కు, కమ్యూనిటీహాల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

నార్సింగి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఒకటో వార్డులో ఉన్న బృందావన్ కాలనీలో పార్కు, కమ్యూనిటీ హాల్‌లను ఏర్పాటు చేయాలని కోరుతూ కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్, కాలనీ వాసులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ బృందావన్ కాలనీలో పార్కు, కమ్యూనిటీహాల్‌లు లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కాలనీలోని ప్రజలంతా సకాలంలో ఇంటి పన్నులు చెల్లిస్తూ కార్పోరేషన్ అభివృద్ధికి సహకరిస్తున్నారని, సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారన్నారు. మౌళిక వసతులైన రోడ్లు, మంచినీరు, డ్రైనేజి, వీధి లైట్లు ఏర్పాటు చేయించామని వివరించారు. కాలనీ వాసుల వినతిపత్రంను చదివిన వెంటనే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి వీలైనంత త్వరగా బృందావన్ కాలనీలో పార్కు, కమ్యూనిటీహాల్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే స్పందన పట్ల కార్పోరేటర్‌తో పాటు, కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. వినతిపత్రం అందించిన వారిలో బంగారు మైసమ్మ ఆలయం చైర్మన్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ అధ్యక్షులు యామిని జంగయ్య, ఆంజనేయులు, రఘు శ్రీకాంత్‌చారి, కమల్, ప్రభాకర్, పాల్, రతన్ రాజు, సమ్మయ్య, అంజయ్య, రమేష్, శ్రీకాంత్, దస్తగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది.ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం.. ఆగష్టు నెల 25వ తేదీన ఆరాంఘర్ చౌరస్తా వద్ద గుర్తు తెలియని 58 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి అనారోగ్యంతో పడి ఉన్నాడు.సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గుర్తు తెలియని ఆ వ్యక్తిని వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.అప్పటి నుంచి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని ఆ వ్యక్తి ఈ నెల 11వ తేదీన మృతి చెందాడు.చని పోయిన వృద్ధుడు మృత దేహాన్ని ఉస్మానియా మార్చురిలో భద్ర పరిచారు.ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వికసించిన బ్రహ్మకమలం.. ఆకట్టుకున్న పుష్పాలు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో అరుదైన బ్రహ్మకమలం వికసించింది. పుష్పాలలో ఏడాదికి ఒకేసారి పూసే పువ్వుగా ప్రత్యేకత కలిగి ఉన్నది. ఎన్ఎఫ్‌సీ కంపెనీ విశ్రాంత ఉద్యోగి అలపాటి మల్లికార్జునరావు ఇంటి ఆవరణలో వివిధ రకాల పువ్వులు, పండ్ల చెట్లను పెంచుతున్నారు. ఆయన ఇంట్లో నాలుగు మొక్కలకు అర్ధరాత్రి బ్రహ్మకమలం పుష్పాలు రాత్రి విచ్చుకొని తెల్లవారూమున తిరిగి మూసుకుపోయాయి. చీకట్లో వెలుగులు విరజిమ్ముతూ తెలుపు వర్ణంలో పూసిన పుష్పాలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. బ్రహ్మకమలం అంటే బ్రహ్మ కూర్చునే పువ్వు అని అర్ధం. హైందవ సాంప్రదాయంలో దీనికి చాలా విశిష్టత ఉందని చెబుతారు. ఈమొక్కపై ఆకులే పుష్పంగా రూపాంతరం చెందడం ప్రత్యేకతగా చెబుతారు. ఈఅరుదైన పుష్పం ఆయన ఇంటి ఆవరణలో పెంచిన మొక్కలకు పూయడం తమకు ఆనందంగా ఉందని మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఇరుగుపొరుగు జనం వచ్చి బ్రహ్మకమలాలను చూసి పరవశించిపోయారని కొందరు పూజలు చేశారని, ప్రతి సంవత్సరం ఇక్కడ పుష్పాలు విరగబూస్తున్నాయని తెలిపారు.

## 15న శ్రీ రాణి సతీ దాదీ దివ్య మేళా



చార్మినార్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : అగర్వాల్, మార్వాడీలు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే శ్రీ రాణి సతీ దాదీజీ దివ్య మేళాను సెప్టెంబరు నెల 15వ తేదీ పాతబస్తీ ఝూలాలో వైభవంగా నిర్వహించటానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతీ సంవత్సరం శ్రీ రాణి సతీ దాదీజీ మందిరంలో జరిగే దివ్య మేళాలో వేలాది మంది అగర్వాల్, మార్వాడీలు పాల్గొని అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తారు. రాణి సతీ దాదీజీ మందిరాన్ని ఎంతో సుందరంగా తీర్చి దిద్దారు. మా నారాయణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్ర వారం ఉదయం 6 గంటలు నుంచి రాత్రి 9 గంటలు వరకు జరగనున్న శ్రీ రాణి సతీ దాదీజీ భవ్య మేళాలో పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారు.కాగా రాణి సతీ దాదీజీ మందిరంలో బుధవారం పూజలు,భజన కార్యక్రమాలు జరిగాయి.

## స్లాబ్ వేస్తుండగా కూలిన భవనం

**గాయపడిన ఇద్దరు కార్మికులు**



ఒకవైపు కూలిపోయిన నిర్మాణం

నిజాంపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : కూకట్‌పల్లి అడ్డగుట్టలో భవనం కూలిన ఘటన మరువక ముందే నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న మరో భవనం కూలిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..రెండవ డివిజన్ పరిధి ఎన్ఆర్ఐకాలనీలో ఓ భవనం నిర్మాణం చేపట్టారు. రెండవ అంతస్థుకు స్లాబ్‌వేస్తుండగా ఒక్కసారిగా మొదటి, రెండవఅంతస్థులు కూలిపోయాయి. ఈప్రమాదంలో ఇద్దరు కార్మికులు లక్ష్మి, అనితలకు గాయాలైయ్యాయి. వీరిని చికిత్స కోసం బాచుపల్లిలోని మమత వైద్యశాలకు తరలించారు. నిర్మాణం నమూనా సరిగా లేకపోవడం, క్యూరింగ్ కాకపోవడం, నాసిరకం పనుల వలనే కూలిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నిర్మాణానికి అనుమతులు, సెట్‌బ్యాక్‌లు లేవని ఆరోపిస్తున్నారు. అయితే హెచ్ఎండిఏ అనుమతులతోనే నిర్మాణం కొనసాగుతుందని ఎన్ఎంసి ప్లానింగ్ విభాగం పేర్కోంటుంది.

## కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీకి నిలయంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి వచ్చేంత వరకు విశేష కృషి జరపాలని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నియమించిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అబ్జర్వర్, కాంగ్రెస్ పార్టీ తమిళనాడు కోశాధికారి, ఎమ్మెల్యే రూబీ మనోహరన్ పిలుపునిచ్చారు. నగరానికి విచ్చేసిన ఆయన ఆహ్వానం మేరకు సికింద్రాబాద్ నియోజకర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ సంఘ సేవకుడు నాగులూరి సాయిబాబా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించారు. ఈయన దాదాపు గంట సమయం పాటు సమావేశమయ్యారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితిని, విజయం సాధించడం కోసం అనుసరించాల్సిన వ్యూహాలను అయనకు వివరించారు. ఈ సందర్భంగా రూబీ మనోహరన్ ఈనెల 16,17వ తేదీల్లో జరుగబోయే సీడబ్ల్యూసీ మీటింగ్, 17న జరుగబోయే విజయభేరి సభను విజయవంతం చేయవలసిందిగా సూచించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంను బలోపేతం చేయడం కోసం తీసుకోవడం చర్యలను తెలిపారు. పార్టీకోసం నాగులూరి సాయిబాబా చేస్తున్న సేవలను రూబీమనోహరన్ అభినందించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : లింగాని ప్రసన్న



అడ్డగుట్ట ఏ-సెక్షన్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: అడ్డగుట్ట ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని డివిజన్ డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అడ్డగుట్ట ఏ-సెక్షన్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహకారంతో కోట్లాధి రూపాయల వ్యయంతో అడ్డగుట్ట డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా దృష్టికి తెచ్చినట్లైతే తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జలమండలి డిజిఎం క్రిష్ణ ఏఈ శ్రవంతి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, పెండెం మనోహర్, ఎల్లయ్య, పొన్నాల రాజు, వసంత, అమర్, మహ్మద్, గౌస్,,ఎండి. ఇస్మయిల్, శంకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షలో పాల్గొన్న బిజెపి నాయకులు



ఉపవాస దీక్షలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్,సెప్టెంబరు 13 ప్రభాతవార్త : నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం నగరంలోని ఇందిరా పార్కు వద్ద జరిగిన బిజెపి ఉపవాస దీక్ష కార్యక్రమానికి చార్మినార్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీతో పాటు పలువురు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలోను విఫలమైందని తెలిపారు.

## ఈ నెల 17న అసోసియేషన్ ఎన్నికలు

చార్మినార్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : ది హైదరాబాద్ హోల్ సేల్ ఆర్ట్ సిల్క్ క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్ రికాబ్‌గంజ్ కార్యవర్గం ఎన్నికలు ఈ నెల 17వ తేదీన జరగనున్నాయని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం గుప్త తెలిపారు.బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12లో ఆదివారం ఉదయం 11 గంటలకు అసోసియేషన్ సమావేశం ప్రారంభం అవుతుందని అనంతరం అసోసియేషన్‌కు చెందిన సభ్యులు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ది హైదరాబాద్ హోల్ సేల్ ఆర్ట్ సిల్క్ క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెశిడెంట్,ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు,కార్యదర్శి,కోశాధికారితో పాటు పద కొండు మంది కార్యవర్గ సభ్యులకు ఎన్నికలు జరుగుతున్నాయి.

## బైకు దొంగల అరెస్టు

తార్నాక, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : బైకులను చోరి చేసి తప్పించుకొని తిరుగుతున్న ఇద్దరిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం. మన్సూరాబాద్‌కు చెందిన ఆర్టిస్టు బవనీయులు కౌషిక్ (21) ఈనెల 6న తార్నాక స్ట్రీట్ నెం.2లో టి.ప్రసాద్ తన ఇంటి వద్ద బైక్‌ను పార్క్ చేసిన వాహనాన్ని చోరి చేసి పారిపోయాడు. అదేవిదంగా వనస్థలీపురం సాహెబ్ నగర్‌కు చెందిన రావేల భోజిత్(18) తార్నాకలో హరిచరణ్ కౌషిక్ తన ఇంటి ముందు పార్క్ చేసిన బైకును దొంగిలించాడు. దీంతో బాదితుల చే ఫిర్యాదు తీసుకున్న పోలీసులు ధర్యాప్తును ప్రారంబించారు. హబ్సిగూడ చౌరస్తావద్ద వాహనాల తనిఖీల్లో కౌషిక్, భోజిత్‌లు వాహనంపై వెళ్లుతూ పట్టుబడ్డారు. దీంతో రెండు వాహానాలను స్వాదీనం చేసుకున్న పోలీసులు వారిని రిమాండ్‌కు తరలించారు.

## అడ్డగుట్ట హెల్త్ సెంటర్‌లో ఆయూష్మాన్ భవ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్



కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి సన్మానిస్తున్న వైద్యులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : అడ్డగుట్ట పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆయూష్మాన్ భవ సెంటర్‌ను బుధవారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వర్చువల్‌గా ప్రారంబించిన కార్యాక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. రాజశ్రీ, డా.సాయిశంకర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ సాహిత్యంలోనే గద్దర్ ఒక అరుదైన వ్యక్తి

**సినీ దర్శకుడు బి.నర్సింగ్‌రావు**

సైఫాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: గుమ్మడి విఠల్‌రావు ప్రజా గాయకుడు గద్దర్‌గా మారి జన నాట్య మండలి ద్వారా సాంస్కృతిక విప్లవాన్ని తీసుకువచ్చారని ప్రముఖ సినీ దర్శకుడు బి.నర్సింగ్‌రావు చెప్పారు. బుర్రకథ కళాకారునీ నుంచి మొదలుకొని 'రక్తంతో నడుపుతాను నా రిక్షాను-నారక్తమే నా రిక్షాకు పెట్రోల్' పాట రాసిన గద్దర్ తెలుగు సాహిత్యంలోనే కాదు ప్రపంచ సాహిత్యంలోనే గద్దర్ ఒక అరుదైన వ్యక్తిని కొనియాడారు. నిజాం కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో బుధవారం కళాశాలలో గద్దర్ సంస్మరణలో 'తెలంగాణ ప్రజా సాహిత్యం-గద్దర్ పాత్ర' అనే అంశంపై జరిగిన సాహిత్య సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అర్ధశతాబ్దంపాటు పాటలు రాస్తూ, ఆటలు ఆడుతూ, వర్గ పోరాటం, విప్లవోద్యమంతోపాటు వర్ణ వ్యవస్థ, కుల వివక్షతపై ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు గద్దర్ భాగమై 800 పాటలు రాశారని గద్దర్‌తో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని నర్సింగ్‌రావు వివరించారు. మట్టి పొలం నుంచి గద్దర్ గడీల నుంచి తాను వచ్చానని అందువల్లనే నాకు నేను నిత్యం చైతన్యం అవుతుండే వాడినని చెప్పారు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మట్లాడుతూ పాటకు అలంకారమైన భాషను అల్లిన వారు గద్దర్ అని చెప్పారు. ఈ సదస్సులో సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.భీమా, గద్దర్ కుమార్తె వెన్నల, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, విమలక్క, సదస్సు కన్వీనర్లు డా.వెల్పుల కుమార్ నలిగంటి శరత్, దరువు ఎల్లన్న, ఏపూరి సోమన్న, సురేందర్, రేలారే గంగ, స్వర్ణ, సురేష్‌మహాజన్, పగడాల నాగేందర్, డా.రాంబాబు, డా.రాజారాంనాయక్ పాల్గొన్నారు.

## మార్పు కోసం బిజెపి పాదయాత్ర



జయా నగర్‌లో పర్యటిస్తున్న రవీందర్‌రావు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మార్పు కోసం బిజెపి పాదయాత్ర 4వ రోజు శేరి లింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని జయనగర్ నుండి బుధవారం పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో తిరుగుతూ స్థానిక సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సురభి రవీందర్‌రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలను ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకులకు ఎందుకు కోపం వస్తుందన్నారు. నిజంగా అభివృద్ధి మీరు చేసినట్లయితే ఎందుకు భయపడుతున్నారని వాస్తవాలు ప్రజలు గ్రహిస్తున్నారని, ప్రజలే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇప్పటికైనా మమ్మల్ని విమర్శించడం మాని వెంటనే డివిజన్‌లో సీసీ రోడ్లను నిర్మించాలని, అడుగడుగున నెలకొన్న గుంత రోడ్లను బాగు చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎల్.నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలయ్‌బలయ్ ఉత్సవాన్ని జయప్రదం చేయాలి

**అలయ్‌బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి**

ధర్నాచౌక్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో త్వరలో జరగబోయే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అలయ్‌బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి కోరారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు సంఘాల నాయకులను ఆమె స్వయంగా కలిసి, అలయ్‌బలయ్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మున్నూరుకాపు సంఘం కన్వీనర్ గంగం రవి, ఆర్యసమాజ్ సీనియర్ నాయకులు గడీల ఆంజనేయులు గౌడ్, కురుమ సంఘం ముషీరాబాద్ కమిటీ అధ్యక్షులు గోడా రవీందర్ లను వారి వారి నివాసాలలో కలసి, అలయ్ బలయ్ ఆహ్వాన పత్రికలను అందచేశారు.

## వాగ్దానాల అమలులో ప్రభుత్వం ముందుంటుంది

**జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్**



ఎర్రగడ్డలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్‌లైన్‌ల శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసఫ్‌గూడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎపుడు ముందుంటుందని జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధి లోని న్యూ సుల్తాన్‌నగర్ లో రూ.4.60లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌళిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా ఈప్రాంతంలో మురుగు కాలువల సమస్యతో డ్రైనేజి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దానికి శాశ్వత పరిష్కారంగా నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వాటర్‌వర్క్స్ మేనేజర్ శ్రీనువాస్, వర్క్ ఇన్స్‌పెక్టర్ షకీల్, మాజీ కార్పొరేటర్ ఎమ్‌డి షరీఫ్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి షరీఫ్ ఖురేషి, అజీమ్, అప్సర్, షఫీ, రహీమ్, యాదగిరి, శ్రావణ్, రామ్‌చందర్, బాలకృష్ణ, ప్రభాకర్, నర్సింహ, గోపి పాల్గొన్నారు.

## నల్ల జెండాలతో టిడిపి నాయకుల నిరసన



రాజీవ్‌నగర్ చౌరస్తాలో ఏపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

యూసఫ్‌గూడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడే గొప్ప విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అనీ ఆయనపై ఆరోపణలు చేస్తూ అరెస్టు చేయడం సమంజసం కాదనీ టిఎన్‌టియుసి రాష్ట్ర సెక్రటరీ వీరమాచినేని రత్నాకర్ అన్నా రు. బుధవారం రాజీవ్‌నగర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు నల్లజెండాలతో టిడిపి జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సైకో జగన్ పాలన పోవాలని సైకిల్ చంద్రబాబు పాలన రావాలని అన్నారు. ఎంతో మంది యువతకు సాఫ్ట్ వేర్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబు నాయుడుని రాజకీయ దురుద్దేశంతో అనగదొక్కేందుకు జగన్ ప్రభుత్వం ఎన్నో కుట్రలు చేస్తుందని అయినా నిర్దోశిగా ప్రజల ముందుకు వస్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వెంకట్‌రమణ, పట్టాభిరామారావు, కుటుంబరావు, కోటేశ్వరరావు, యార్లగడ్డ సాంబశివరావు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం ఆయుష్మాన్‌భవ

**కార్పొరేటర్ పావనీ వినయకుమార్**

చిక్కడపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: ఆయుష్మాన్‌భవ కార్యక్రమం పేద ప్రజలకు ఆరోగ్య సంజీవిని అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. బుధవారం గాంధీనగర్ డివిజన్‌లో అరుంధతినగర్ బస్తీ దవాఖానలో బిజె వైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, డాక్టర్ అనిత, స్టాఫ్ నర్సు, అనుపమ, గ్యాబ్రియేల్‌తో కలిసి సాంఘిక ప్రసార మాధ్యం ద్వారా ఆయుష్మాన్‌భవ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షిం చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన ఈ పథకం లక్ష్యం-ఏ వ్యక్తిని వదిలివేయకూడదని, ఏ గ్రామం వెనుకబడి ఉండకూడదని, సార్వత్రిక ఆరోగ్య కవరేజి లక్ష్యాన్ని సాధించడంలో మన దేశం విజయవంతమవుతోందని రాష్ట్రపతి అన్నారని వివ రించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, నవీన్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

**బండ్లగూడ జాగీర్ కమిషనర్ శరత్‌చంద్ర**



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న శానిటేషన్ సిబ్బందితో సమావేశమైన కమిషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో పారిశుద్యం విషయంలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం 5.గంటల నుంచి 8.గంటల వరకు కమీషనర్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. మహిళా, పురుష కార్మికులందరిని సమావేశ పరిచి శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అశ్రద్ధ చేసినట్లు ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధులు విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో వీధులు, రోడ్లకు ఇరువైపులా ఎక్కడా చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని ఆదేశించారు. ముఖ్యంగా చెత్త, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలోనే ఈగలు, దోమలు వృద్ధి చెంది అంటు వ్యాధులను వ్యాపింపచేస్తాయని, ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏ జవాన్ పరిధిలో చెత్త సరిగ్గా ఎత్తలేదని స్థానిక ప్రజలు ఫిర్యాదు చేసినా, విష జ్వరాలు విజృంభిస్తున్నాయని తెలిసినా ఆ జవాన్, శానిటేషన్ సిబ్బందిపై వేటు తప్పదని హెచ్చరించారు. చెత్త విషయంలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, అందరూ ఇంటిలో వెలువడే చెత్తను రోడ్లపై కాకుండా, ఆటోల్లోనే వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నరేష్, జవాన్లు, డ్రైవర్లు, స్వీపర్లు, కామాటీలు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

## సమస్యలు పరిష్కరించాలని వినతి

దుండిగల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సంక్షేమసంఘాల సభ్యులు, బస్తీవాసులు బుధవారం ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమతమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ ఆయా ప్రాంతాల్లోని సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితంగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విశాల్‌గౌడ్

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి.విశాల్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపాధ్యాయులను సత్కరించి బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రుల తరువాత గురువులను దైవంగా బావించాలన్నారు. మనకు విద్యనందించి సన్మార్గంలో పయనించేలా ఉపాధ్యాయులు ఎల్లవేళలా కృషి చేస్తారన్నారు. ఉపాధ్యాయులు తెలిపిన విధంగా విద్యార్థులు చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. గురువులను ఎల్లప్పుడు గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాజాపాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓల్డేజ్ హోంకు 40వేల ఆర్థిక సాయం



నిర్వాహకులు పెద్దిశంకర్‌కు చెక్ అందజేస్తున్న రాకేష్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త: హోల్డేజ్‌హోంలో వృద్ధుల కష్టాలను చూసి చలించిన పోయిన ఓవ్యక్తి వారికి అండగా నిలవాలనుకున్నాడు. ఇందుకోసం మానవతా దృక్పథంతో ఆశ్రమానికి 40వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈమేరకు బుధవారం నల్గొండ జిల్లా నిడమనూరు మండలం, నర్సింహుల గూడెంకు గ్రామానికి చెందిన దాత ఇ.పలేరెడ్డి రాకేష్‌రెడ్డి రెడిటూ సర్వ్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం నిర్వాహకులు పెద్దిశంకర్‌కు చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహుల గూడెంకు చెందిన పరెడ్డి శశాంక్‌రెడ్డి,చిలుక గోవర్ధన్‌రెడ్డి, అనిల్‌కుమార్, పి.సాయికిరణ్, ఎస్.చిన్నా, ఈశ్రీనివాస్, కె.కోటేశ్వర్,మణికుమార్ పాల్గొన్నారు.

## రాజ్‌దర్బార్‌లను తలపించిన జీ-20 శిఖరాగ్ర సమావేశాలు

**సాధించిందేమిటి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్**

సైఫాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన జీ-20 శిఖరాగ్ర సమావేశాలు రాజ్‌దర్బార్‌లు తలపించి, విదేశీరాజులను మురిపించిందని, కాని ప్రపంచ ప్రజలకు, భాగస్వామ్య దేశాల్లోని సమస్యలకు ఏలాంటి నిర్దిష్టమైన పరిష్కారాలు చూపలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. ఈ సమావేశాలు పెద్ద మనుషులు కలయిక లాగా పైపై మాటలతో ఇతరులను నొప్పించకుండా అందరూ సంతోష పడేలా ఉందని, కాని వివిధ దేశాల కార్యనిర్వాహక అధినాయకులు పాల్గొన్న సమావేశంలాగా లేదన్నారు. ఉగ్రవాదంపై గత సమావేశాల్లో చేసిన తీర్మానాన్ని తిరిగి ఆదే తీర్మానాన్ని ఈ సమావేశాల్లో చేశారని, కాని గత సమావేశాల నుంచి ఇప్పటి వరకు ఈ విషయంలో సాధించిన పురోగతిని ఈ సమావేశాల్లో చర్చించలేదన్నారు. మతోన్మాదం, ఉగ్రవాదం రెండు కవల పిల్లలేనన్న వాస్తవాన్ని గుర్తించి మతోన్మాదంను ప్రోత్సహిస్తున్న దేశాలపై ఏలాంటి చర్యలు కాని, సూచనలు కాని, హెచ్చరికలు గాని చేయడం జీ-20 సమావేశాలు విఫలం చెందాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుత కాలం యుద్ధకాలం కాదని తీర్మానంలో చెపుతూనే యుద్ధాలను ప్రోత్సహిస్తున్న అమెరికాను నియంత్రించే చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు ప్రారంభం



లబ్ధిదారులకు ఇన్సూరెన్స్ కార్డును అందజేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : వివేకానందనగర్‌లోని బస్తీ దావఖానలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ బుధవారం ప్రారంభించారు అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బడుగు వర్గ ప్రజలందరూ మీసేవ కేంద్రంలో హెల్త్ కార్డుకి దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి గాను 5లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కవర్ అవుతుందన్నారు. ఉచితంగా సర్జరీలు, వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. ఈ పథకం గవర్నమెంట్ హాస్పిటల్‌నే కాకుండా గుర్తింపు పొందిన ప్రైవేట్ హాస్పిటల్స్‌లో కూడా ఈ హెల్త్ కార్డుని వినియోగించుకోవచ్చని తెలిపారు. దీనికిగాను ప్రతి ఒక్కరూ వారి ఆధార్ కార్డులలో ఫోన్ నెంబర్ లింక్ అయ్యి ఉండాలన్నారు. 17సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవఖాన డాక్టర్ యాస్మిన్, నర్సు జ్యోతి, సిబ్బంది ప్రభ, బిఆర్ఎస్ నాయకులు మారెమ్మ, పద్మ, పాపమ్మ, కె.పద్మ, మంజుల, లక్ష్మీ, రమేష్, శెట్టి, నవీన్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్‌గా డా. కిరణ్ సేవలు మరువలేనివి



బదిలీపై వెళుతున్న డా. కిరణ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న వైద్యులు

తార్నాక, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : లాలాపేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి సూపరింటెండెంట్ గా డా.కిరణ్ చేసిన సేవలు మరవలేనివని క్లస్టర్ ఇంచార్జి డా. రాజశ్రీ పేర్కొన్నారు. లాలాపేట్ హెల్త్ సెంటర్‌లో 10 సంవత్సరాలుగా వైద్యసేవలందించి తాండూర్ పట్టణానికి బదిలీపై వెళ్లుతున్న సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ డా. కిరణ్ వీడ్కోలు సభను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రాజశ్రీతో పాటు ఇతర వైద్యులు మాట్లాడుతూ డా. కిరణ్ లాలాపేట్ కమ్యూనిటీ సెంటర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు నిరుపేద రోగులకు ఎంతో సేవలందించి వారి మన్నలను పొందారని గుర్తు చేశారు. ఆయన పదేళ్లుగా రోగులకు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఆసుపత్రి అభివృద్ధి జరుగడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సహచర సిబ్బంది. డాక్టర్లు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అదేవిదంగా ఇక్కడే పనిచేసిన మరో డా. విద్యానంద్, విజయ్ పాల్‌ను కూడా వారు ఘనంగా సత్కరించారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

**టీడీపీ రాష్ట్ర నాయకులు, కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారి వెంకటేష్**



లంగర్‌హౌస్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కార్వాన్ టీడీపీ నాయకులు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని టీడీపీ రాష్ట్ర నాయకులు, కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారి వెంకటేష్ ఆరోపించారు. ప్రతిపక్ష పర్టీలకు చెందిన నేతలను అరెస్టు చేస్తే నాయకులు, కార్యకర్తలు భయపడతారనే భ్రమలో ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉండడం దురదృష్టకరమన్నారు. నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం కార్వాన్ లంగర్‌హౌస్ ప్రధాన రహదారిలోని గాంధీ విగ్రహం వద్ద టీడీపీ నేతలు నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి వెంకటేష్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బుగిడి అనూప్‌కుమార్‌లు మాట్లాడుతూ...అక్రమ అరెస్టులతో టీడీపీ నేతలను బయపెట్టలేరన్నారు. ఎంత బయపెట్టిన బెదిరే కార్యకర్తలు టీడీపీలో లేరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యంగ బద్ధ వ్యవస్థలను తనకు అనుకూలంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన న్యాయ వ్యవస్థ ద్వారా ఎదుర్కొంటామన్నారు. నిరసన కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సురేందర్‌సింగ్, చంద్రశేఖర్‌గౌడ్, రాఖేస్, శివరాజ్, శ్రీను ఖైరుద్దీన్, చంద్రకాంత్, దేవేందర్, ధన్‌రాజ్ కార్యకర్తలు ఉన్నారు.

## హాస్టల్ నిర్వాహణపై లెక్కలు బయటపెట్టాలి

**విశ్వకర్మ హాస్టల్ పరిరక్షణ కమిటీ డిమాండ్**



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న చైర్మన్ లక్ష్మణ్‌సేన, రంగాచారి, విజయలక్ష్మీ

హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త: బొగ్గులకుంటలో ఉన్న విశ్వకర్మ బాయ్స్‌హాస్టల్ నిర్వాహణ ఆదాయాలు, అప్పుల లెక్కలు తేల్చాలని విశ్వకర్మ బాయ్స్ హాస్టల్ పరిరక్షణ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌సేన బొజ్జ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యసలహాదారు పులిగిల్ల రంగాచారి, వైస్ చైర్మన్ శివకోటి విజయలక్ష్మీలతో కలిసి మాట్లాడారు. పేదవిశ్వకర్మ విద్యార్థుల వసతికోసం నిర్మించిన ఈహాస్టల్లో ప్రస్తుతం ఉన్న ట్రస్ట్ బోర్డు సభ్యులు అనేక అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. హాస్టల్‌భవనంపై రూ.50లక్షలు అప్పులు అయ్యాయని, ఓపాఠశాలకు లీజుకు ఇవ్వాలని భావిస్తుందని వెంటనే ఆలోచన విరమించుకోవాలన్నారు. 2008 నుంచి ఒకేట్రస్ట్ బోర్డు కొనసాగుతుందని పదిహేను సంవత్సరాలకు సంబంధించి బ్యాలెన్స్‌షీట్ ప్రజల ముందు ఉంచాలన్నారు. ట్రస్ట్‌బోర్డులో రాష్ట్రంలోని 39జిల్లాల నుంచి విశ్వకర్మలను సభ్యులుగా చేర్చుకోవాలన్నారు. ఈవిషయంపై ఇప్పటికే ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఐటీ కమిషనర్ ,హైకోర్టు దృష్టికి తీసుకెళ్లామని ఈనెల 18లోగా బోర్డు సభ్యులు సమాధానం ఇవ్వకుంటే ప్రభుత్వ సహకారం కోరతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నాంపల్లి సోమాచారి, కమ్మరి మహేష్, మెడోజి రాంబ్రహ్మం, శంకరాచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ నిరాహార దీక్షలో పాల్గొన్న కూకట్‌పల్లి బిజెపి శ్రేణులు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : కేంద్రమంత్రి, తెలంగాణ బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరుద్యోగులను దగా చేసిన బిఆర్ఎస్ సర్కారుకు వ్యతిరేకంగా బిజెపి 24గంటల నిరాహార దీక్ష కార్యక్రమంలో బుధవారం కూకట్‌పల్లికి చెందిన బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి అధ్యక్షతన కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. జాడలేని గృహలక్ష్మీ పథకం, దళిత ముఖ్యమంత్రి ఎక్కడ, బంగారు తెలంగాణలో మహిళలకు రక్షణ కరువయ్యిందని, డ్రైనేజీలు ఆగమై, ఇండ్లల్లోకి నీళ్ళు పోయి ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. 3016 నిరుద్యోగ భృతి ఎక్కడ అంటూ పలు నినాదాలతో ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కిషన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవుని ఆలయంలో బంగారం మాయం..!



రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయం దృశ్యం

**రామంతాపూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో బంగారం మాయం అయినట్లు ఆలయ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో దేవాదాయశాఖ అధికారులు దీనిపై విచారణకు ఆదేశించారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్‌లోని పురాతన శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది. ఆలయానికి ఎకరాల కొద్ది భూములతోపాటు, బంగారం,వెండి, ఇతర ఆభరణాలు ఉన్నట్లు దేవాదాయ శాఖ రికార్డులతో ఉంది. అయితే గత 2010 మే 11న దేవాదాయశాఖ అధికారులు ఆలయ రికార్డులు పరిశీలించి అప్పటి రికార్డుల ప్రకారం 233 గ్రాముల బంగారం, 23 కిలోల వెండి, ఇతర వస్తువులు ఉన్నట్లు నమోదు చేశారు.

## ఉన్నతాధికారులకు ఫిర్యాదు : విచారణకు ఆదేశం

2010 నుంచి 2023 వరకు ఎంత బంగారం, వెండి వచ్చిందో కూడా రికార్డు చేయలేదు. అయితే కొద్ది నెలల క్రితం ఆలయం వార్షికోత్సవాలు నిర్వహించడంతో స్వామి వారికి ఆభరణాలు వేసేందుకు నిర్ణయించారు. దీంతో ఆలయ కార్యనిర్వహణ అధికారిని స్వామి వారికి బంగారం వేయాలని కోరగా, అప్పటికే బంగారం లేదని చెప్పినట్లు ఆలయ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి తెలిపారు. దీంతో స్థానికుల వినతి మేరకు దేవాదాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాను బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తనకు బంగారం చూపించలేదని చైర్మన్ పేర్కొన్నారు. దీనిపై ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యచంద్రారెడ్డిని వివరణ కోరగా ఆలయంలో బంగారం మాయమైనట్లు ఫిర్యాదు చేశారని, దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారని తెలిపారు. అప్పట్లో పనిచేసిన ఆలయం కార్యనిర్వహణ అధికారులను పిలిపించి విచారణ కూడా చేశారని, అధికారులు బిజీగా ఉండడంతో దీనిపై కొంత ఆలస్యం అవుతుందని తెలిపారు. ఆలయానికి చెందిన బ్యాంక్ లాకర్ కూడా 2010 తర్వాత తెరువలేదని ఈఓ చెప్పగా, 2014లో ఒకసారి తెరిచినట్లు ఆలయ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి, ఆలయ కమిటి నేతలు జగన్, భాస్కర్,శ్రీనివాస్‌రెడ్డిలు పేర్కొంటున్నారు. 2010 లెక్కల ప్రకారం స్వామి వారి ఆభరణాల విలువ రూ.8లక్షల 18వేలు నిర్ణయించారు. ప్రస్తుతం వీటి విలువ సుమారు రూ. 50లక్షలు ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. స్వామి వారి బంగారం మాయమైనట్లు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు ఆలయ కమిటి నేతలు తెలిపారు. ఏది ఏమైనా స్వామి ఆభరణాలపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కూరగాయల సంతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



ఇంజాపూర్ నిర్వహిస్తున్న సంతలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**తుర్కయాంజాల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ చౌరస్తాలో ఆది, సోమవారాల్లో ఇంజాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసే కూరగాయలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా తుర్కయంజాల్ చౌరస్తా నుండి నాదర్‌గుల్ వెళ్లే దారి ఒకటే రోడ్డు ఉందని దీంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ సమస్య కనిపించడం లేదా అని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. అదేవిధంగా సోమవారం ఇంజాపూర్ నుండి హయత్‌నగర్‌కు, తొర్రూరుకు వెళ్లే రోడ్డులో బైక్‌లు, కార్లు, భారీ వాహనాలు అదే రోడ్డుపై వెళుతుడడంతో సంత రోజూ చిరువ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు రహదారిని కబ్జా చేస్తూ దురాణాలు ఏర్పాటు చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలమవుతుందని, దీంతో తమ వ్యాపారాలు సైతం దెబ్బతింటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంత మరోచోట ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్లపై, దుకాణాలముందు వాహనాలు నిలవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ట్రాఫిక్ పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా సంతలో జేబు దొంగలు బెడద కూడా ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటికి పరిష్కారం లభించాలంటే అధికారులు సంతను మరోచోటికి మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

**రోడ్లపై పార్కింగ్‌తో ఇబ్బందులు...** తుర్కయంజాల్ చౌరస్తాలో వాహనదారులు ఇష్ట మొచ్చినట్లుగా వాహనాలను నిలపడం ద్వారా ట్రాఫిక్ జామ్ ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రాఫిక్ పోలీసులు స్పందించి రోడ్లపై వాహనాలను నిలవకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

**మరో ప్రాంతానికి మార్చాలి...** రోడ్లు కబ్జా చేస్తూ ఏర్పాటు చేస్తున్న సంతను మరో ప్రాంతానికి మార్చాలని, సంత కారణంగా ప్రజలు బయటకు రావాలంటే స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందరికీ అనుకూలంగా ఉండే చోట మార్కెట్ స్థలాన్ని ఎంపిక చేసి సంతను మార్చాలని కోరుతున్నారు.

## నీట్ జాతీయ స్థాయి పీజీ పరీక్షలో ప్రవల్లికారెడ్డికి అత్యుత్తమ ర్యాంకు

**కుషాయిగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** నీట్ జాతీయస్థాయి పోస్ట్ గ్రాడ్యుయేట్ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించిన అంబవరం ప్రవల్లిక రెడ్డి కి హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ వైద్య కళాశాలలో పిజి ఆబ్స్టిక్స్ అండ్ గైనికాలజి (ఓబిజి ఎంఎస్) విభాగంలో మెడికల్ సీట్ సాధించింది. ఈ సందర్భంగా కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీకి చెందిన జగజీవన్‌రెడ్డి, గీతాదేవి దంపతుల కుమార్తె ప్రవల్లికరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు అత్యుత్తమ సేవలందిస్తానని తెలిపారు. వైద్యురాలిగా నిరుపేదలకు సేవలు అందించాలనేదే లక్ష్యమని తెలిపారు. ఉస్మానియా అధ్యాపకులు, కుటుంబ సభ్యుల సహకారంతో నాకు ఈ అవకాశం దక్కిందని తెలిపారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలోనే ఆమె ఎంబిబిఎస్ పూర్తి చేసారు. అక్కడే మళ్ళీ పిజి సీట్ రావడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

## రామకృష్ణారెడ్డికి బిజెవైఎం వారియర్ అవార్డు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డికి పార్టీ తరపున ప్రతిష్టాత్మక బిజెవైఎం వారియర్ పురస్కారం లభించింది. యువమోర్చా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బిజెపి బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాలను విజయవంతం చేయడమే కాకుండా అక్రమ కేసులు, పోలీసుల లాఠీ దెబ్బలను సైతం లెక్క చేయకుండా ప్రభుత్వ వ్యతిరేక పోరాటాల్లో పార్టీ తరపున చురుకుగా పాల్గొంటున్న ఆయన సేవలను గుర్తించి బిజెవైఎం వారియర్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు యాదీష్ ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్ చేతుల మీదుగా రామకృష్ణారెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి : డాక్టర్ కె.లక్ష్మణ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** సనాతన ధర్మంపై దాడులు జరుగుతున్నాయని సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ హెచ్చరించారు. మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా నాగోల్ డివిజన్ సాయినగర్‌లో లక్ష్మణ్ మట్టి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు మంత్రి ఉదయనిదిస్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణఆధ్వర్యంలో లక్ష్మణ్‌కు తిలకందిద్ది ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, చింతల సురేందర్‌యాదవ్, ఐలయ్య, నరేందర్‌రెడ్డి, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం : గీత

**హయత్‌నగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** రోజువారి ఆహారంలో భాగంగా చిరుధాన్యాలను సైతం వినియోగించాలని తద్వార ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ జోర్క గీతశ్రీరాములు అన్నారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కుంట్లూర్ గ్రామం అంగన్‌వాడీ సెంటర్-3లో పోషనమాస ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలతో పాటు చిన్నారులు సైతం అన్ని రకాల చిరుధాన్యాలను ఆహారంలో తీసుకోవాలని సూచించారు. ఆయా చిరుధాన్యాలవల్ల కలిగే ప్రయోజనాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వనజ వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, స్వరూప, శైలజ, భాను, స్వప్న పాల్గొన్నారు.

## చంద్రబాబును జైలుకు పంపడం క్రూరమైన చర్య

**హయత్‌నగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** నాలుగున్నర దశాబ్దాలుగా అవినీతి మరకలేకుండా ప్రజాసేవలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై అసత్య ఆరోపణలతో జైలుకు పంపడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రూరత్వానికి నిదర్శనమని తెదేపా ఎల్.బి.నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ ఎస్.వి.కృష్ణప్రసాద్ అన్నారు. చంద్రబాబును జైలుకు పంపడాన్ని నిరసిస్తూ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హయత్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయ నాయకుడిగా అవినీతి రహిత పాలన అందించిన చంద్రబాబుపై అవినీతికి మారుపేరుగా ఉన్న జగన్ మోహన్‌రెడ్డి దురుద్ధేశ్యపూర్వకంగానే తప్పుడు కేసులు బనాయించినట్లు ఆరోపించారు. చంద్రబాబు విడుదలయ్యేవరకు శాంతియుత ఆందోళనను కొనసాగిస్తామని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్‌ను గద్దెదించేవరకు పోరాటం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ పార్టీ అధ్యక్షుడు మరాటి బిక్షపతి, నాయకులు దుర్గం మల్లేష్, వెంకటగాంధీ, ప్రసాద్, కృష్ణవేణి, చంద్రశేఖర్, విజయ్‌నేత పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : భాగ్యలక్ష్మి



ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట,సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శాలివాహననగర్ పట్టణ ఆరోగ్యకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో ఇది ఒక కొత్త ప్రారంభించామన్నారు. ప్రధాని మోడి ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 5లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య భీమా హెల్త్‌కార్డు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తరుణ్, డాక్టర్ ప్రణీత, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు భారీగా జనసమీకరణ : రాగిడి లక్ష్మారెడ్డి



విజయభేరి సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ విజయభేరి సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హబ్సిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ ఇంచార్జీ కొలను హనుమంత రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17న తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సభకు భారీ ఎత్తున తరలివస్తున్నారని తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ప్రతి ఒక్కరు మద్దతు ప్రకటించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అన్ని డివిజన్లనుంచి జన సమీకరణ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మేకల శివారెడ్డి, మేడల మల్లికార్జున్‌గౌడ్, అంజిరెడ్డి, రాఘవరెడ్డి, పోలిపాక అంజయ్య, పత్తికుమార్, వి.సంజీవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎం.డి.రఫీక్, కాలేరు జైనవీన్, వినోద్ ముదిరాజ్, సంజయ్ జైన్, షేక్ మదర్‌వలీ, సుధాకర్‌శెట్టి, దాసరి కృష్ణ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**సైదాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సైదాబాద్ డివిజన్ ఏకలవ్యనగర్‌లోని వాలీబాల్ గ్రౌండ్‌ను శుభ్రం చేసి చదును చేశారు. ఈ పనులను పర్యవేక్షించిన అనంతరం కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఏ మహేందర్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్కు వద్ద చేపట్టిన ఉపవాస దీక్షలో పాల్గొన్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి..



24 గంటల ఉపవాస దీక్షకు మద్దతు తెలుపుతున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి..

**నేరెడ్‌మెట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** విద్యార్థులు, యువత, నిరుద్యోగుల భవిష్యత్తుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని రాష్ట్ర బీజెపి అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరా పార్కు వద్ద కిషన్ రెడ్డిఆధ్వర్యంలో చేపట్టిన 24గంటల ఉపవాస దీక్షలో వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రంలోని విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి గెలిచిన తర్వాత వాటిని విస్మరించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపి బండి సంజయ్, నాయకులు సదానందగౌడ్, ఓంప్రకాష్, శ్రీకాంత్‌యాదవ్, సుశీల, చైతన్య, మల్లేష్, సోమనాథ్, గోపాల్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రూ. ఐదు లక్షల ఉచిత ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ



ఆరోగ్యశ్రీ కార్డు దరఖాస్తులను తీసుకుంటున్న విఠల్ యాదవ్ తదితరులు

**నాచారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శ్రీకార్డులను బుధవారం పంపిణీ చేశారు. రూ.5లక్షల ఉచిత ఇన్సూరెన్స్ కార్డులు, పీఎంజేఆర్‌వై ఆయుష్మాన్ భారత్ ఇన్సూరెన్స్‌కోసం అర్హులనుంచి నాచారం అన్నపూర్ణ కాలనీలో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.సుమారు 500 మందికి కార్డుల కోసం దరఖాస్తు చేయించి కార్డులను అందజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విఠల్ యాదవ్, కట్టబుచ్చన్న గౌడ్, రవీందర్‌గౌడ్, కిట్టు, జహీర్, అంజయ్య, పాండు నాయక్ తధితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

**మలక్‌పేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** ఈ నెల 18వ తేదీ నుండి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితా నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మలక్‌పేట మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పలు సంవత్సరాలనుండి మహిళా బిల్లుకు మోక్షం లభించకుండా పెండింగ్‌లో ఉందని తెలిపారు. మహిళా బిల్లుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన పోరాటానికి దేశ వ్యాప్త మద్దతు లభించిందన్నారు. ఈ బిల్లు కోసం అన్ని రాజకీయపార్టీలు ఏకమై మద్దతివ్వాలని కోరారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చైర్‌పర్సన్ అనితానాయక్ పేర్కొన్నారు.

## మంత్రుల సహకారంతో మీర్‌పేట్ సమగ్రాభివృద్ధి



పనులు ప్రారంభించిన మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** మంత్రులు కెటిఆర్, సబితా ఇంద్రారెడ్డిల సహకారంతో మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి జరుగుతున్నదని మేయర్ ముడావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిలు అన్నారు. స్థానిక 36వడివిజన్ ఎంఎల్ఆర్ కాలనీలో రూ. 51 లక్షల సిసి రోడ్డు నిర్మాణపు పనులను బుధ వారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్‌లు మాట్లాడుతూ మంత్రుల చొరవతో నేడు అభివృద్ధిపరంగా మీర్‌పేట్ ముందుకు దూసుకుపోతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వాణి, డిఇఇ గోపినాథ్, ఎఇఇ శ్రీనివాసులు, కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు మోడల బాలకృష్ణ సాగర్, వేముల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల కోసం కౌన్సిల్ తీర్మాణం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో కార్పొరేషన్ తరపున అవసరమైన ఏర్పాట్లకు 76లక్షల రూపాయలను కేటాయించేందుకు కౌన్సిల్ తీర్మాణం చేసింది. బుధవారం కమీషనర్ బడుగు సుమన్‌రావు ఆధ్వర్యంలో మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించి గణేష్ ఊరేగింపు, రోడ్ల మరమ్మతులు, నిమజ్జనం, విద్యుత్ దీపాలు, క్రేన్లు ఏర్పాటు చేయాలని సభ్యులు నిర్ణయించడంతో ఈ మేరకు రూ.76 లక్షలతో చేపట్టే పనులకోసం సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్లు సూర్ణగంటి అర్జున్, తోట శ్రీధర్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, డిఇఇ జ్యోతి, ఎఇఇలు బిక్కూ నాయక్, వినీల్‌గౌడ్, అధికారులు నాగేశ్‌బాబు, వి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ శ్రావణ్..

**నేరెడ్‌మెట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** పోస్టాఫీసులో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 140 డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలో పోస్టాఫీసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డెవలప్‌మెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోస్టాఫీసులో ఎన్నో మంచి పథకాలున్నాయని వాటిలో సుకన్య సంవృద్ధి యోజన, రూ.399లకే లైఫ్ ఇన్సురెన్స్, మొబైల్ ఏటిఎం, ఆధార్ అప్‌డేట్ తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సునిత, పోస్టల్ అధికారులు హేమలత, నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును జైలు నుండి విడుదల చేయాలి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడిని రాజమండ్రి జైలు నుండి విడుదల చేయాలని మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు మేరకు బుధవారం బాబు అరెస్టుకు నిరసనగా మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నలుపు రిబ్బన్లతో దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమురేష్, వాసుసాగర్, శ్రీనివాస్, శాస్త్రి, సుందర రామయ్య, జానయ్య పటేల్, ప్రేమ్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీకోటిని అవమానించడం సబబు కాదు

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** హిందూత్వవాది, గో సంరక్షకుడు, ఆర్యవైశ్యనాయకులు చీకోటి ప్రవీణ్‌కుమార్ ఎంతోమంది విద్యార్థులకు విద్యా, అంగవికలాంగులకు ఆదుకొని ఎన్నో దేవాలయాల జీర్ణోద్దారణ చేయించిన నాయకుడిని బిజెపి అవమానపర్చడం సబబు కాదని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మొగుళ్ళ ఉపేందర్‌గుప్తా, రాష్ట్ర వుడ్ బెస్ట్ ఇండ స్ట్రీస్ చైర్మన్ చకిలం రమణయ్యగుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీపై ఇష్టంతో ఢిల్లీ పెద్దలను కలసి రాష్ట్ర నాయకులు, అధ్యక్షుని అనుమతితో భారీ ఊరేగింపుతో రాష్ట్ర కార్యాలయానికి చేరితే అక్కడ నాయకులు అందుబాటులో లేక పోవడంపట్ల అసహనం వ్యక్తం చేశారు. స్వార్థ నాయకులు బీజేపీని ఇంటి పార్టీగా భావిస్తూ బీజేపీని నాశనం చేసే పనిలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య నాయకుడు చికోటి ప్రవీణ్ బీజేపీలో చేరికపై అవమానిస్తే యావత్తు వైశ్యజాతిని అవమానించినట్లు భావించాల్సి వస్తుందన్నారు. ఎంపీ బండి సంజయ్, మాజీ ఎంపీ విజయ శాంతి, ఎమ్మెల్యే రాజాసింగ్, మాజీ మంత్రులు చంద్రశేఖర్, కృష్ణయాదవ్, చీకోటి ప్రవీణ్ బలమైన హిందూత్వవాదులకు అన్యాయం, మాజీ ఎమ్మెల్యే, నటి జయసుధకు సన్మానం ఎంతవరకు సబబు అని ఆయన నిలదీశారు.

## బిఎల్ఆర్‌కు కార్పొరేటర్ల సంఘీభావం



పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి మద్దతు పలికిన కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు

**కుషాయిగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** బండారి లక్ష్మారెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తామని, కాప్రా సర్కిల్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన లక్ష్మారెడ్డి తన ప్రచారాన్ని మరింత వేగవంతం చేసేందుకు సైనిక్‌పురి నుండి తన ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాప్రా సర్కిల్‌కు చెందిన కార్పొరేటర్లు స్వర్ణరాజు శివమని, జేరిపోతుల ప్రబుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతిశేఖర్‌లతోపాటు అన్ని డివిజన్ల పార్టీ అధ్యక్షులు సుడుగు మహేందర్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు గుండారం శ్రీనివాస్‌రెడ్డి, జోష్ణనాగేశ్వరరావు, హనుమంత్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వంజరి ప్రవీణ్, అంజయ్య, అంజలి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద విదేశీ విద్యా పథకాన్ని బ్రాహ్మణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా పేద బ్రాహ్మణ విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన వివేకానంద విదేశీ విద్యా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బడంగ్‌పేట్ నగరబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు మంగు రాఘవ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమం కోసం కెసిఆర్ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారనీ అందులో భాగంగా పేద బ్రాహ్మణులు వ్యాపారం చేసుకోవడానికి రూ.5 లక్షల రుణ సహాయం పథకాన్ని అదే విధంగా విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే విద్యార్థుల కోసం వివేకానంద విద్యా పథకం ప్రవేశపెట్టారని వివరించారు. ఈ నేపథ్యంలో 15వ తేదీ చివరి రోజు కావడంతో అర్హులైన వారు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఉపవాస దీక్షకు తరలిన బిజెపి నాయకులు



ఉపవాస దీక్షలో పాల్గొన్న జంగం శ్వేత, లింగాల హరిగౌడ్

**సైదాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** తెలంగాణా ఉద్యమ సమయంలో మన ఉద్యోగాలు మనకే అని హామీ ఇచ్చి వాటిని నిజం చేయడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ విఫలమయ్యారంటూ తెలంగాణా బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చేపట్టిన 24 గంటల ఉపవాసదీక్షలో ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్, జిల్లా స్పోక్స్ పర్సన్ వీరేంద్రబాబులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి : ఏసిపి శంకర్‌రాజు



ట్రాఫిక్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసిపి శంకర్‌రాజు

**మలక్‌పేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసిపి శంకర్‌రాజు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని అవంతి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాంగ్ రూట్‌కు వెళ్లడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, స్టాప్‌లైన్, ట్రిబుల్‌రైడింగ్, తదితర వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వాహనాలను అతివేగంతో ట్రాఫిక్ నియమాలు తెలియకుండా నడపడంతో ఇతరులకు యాక్సిడెంట్ చేసి ఇరువురికి ఆరోగ్య, ప్రాణ, ఆస్తినష్టాలు సంభవిస్తున్నాయన్నారు. యువత 18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలన్నారు. వాహనాలకు అన్ని సర్టిఫికేట్లు ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు కలిగిన సందేహాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటేశ్వరరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కల్చరల్ కమిటీ కో చైర్మన్లుగా కటకం భాస్కర్, తోట శివకుమార్



నియామక పత్రం అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ కల్చరల్ కమిటీ కోచైర్మన్‌లుగా కటకం భాస్కర్, తోట శివకుమార్‌లు నియామకం అయ్యారు. నాగోల్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త బుధవారం భాస్కర్, శివకుమార్‌లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ తెలంగాణ స్టేట్ కల్చరల్ కమిటీ చైర్మన్ కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌కేనగర్‌లోని ఇండర్ స్టేడియంలో సీనియర్ సిటిజన్స్ హాల్‌ను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, జిఎన్‌వి సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
(మల్కాజ్‌గిరి, ప్రభాతవార్త)